రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 88. దయా జలధి ద్వారకవాసి

ప॥ దయాజలధి ద్వారకవాసి

శరణుకోరితిని మోక్షము నరసి

భక్తుల పాపప్రక్షాళన చేసి

ఆదరించు కరుణామృతవర్షీ ! ॥దయా॥

చ॥1 తాప కూపమున దీపం నీవే

పారమార్థిక రూపం నీవే

లౌకిక పంకం దూరం చేసి

మాపై వెలుగును ప్రసరించుమయా ॥దయా॥

చ॥2 ఎన్నగ తరమా నీదు ప్రేమ

ఆపద్బాంధవ సాయి రామా

కంటిపాపగ నెలకొనవయ్యా

కన్నతండ్రిగ కొల్చెదమయ్యా ॥దయా॥